మెనూ ప్రకారం భోజనం అందించాలి: తహసీల్దార్

ఆశ్రమ పాఠశాలలో వంటశాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ అశోక్‌కుమార్

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 18: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఆర్లగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధనపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులు, వార్డెన్‌కు సూచించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీల్లో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

ప్లాంటేషన్లను పరిశీలించిన సీసీఎఫ్

పినపాక(కరకగూడెం), సెప్టెంబర్18: మండలంలోని జానంపేట ఫారెస్టు బీట్‌లోని 11 హెక్టార్లలో వేసిన ప్లాంటేషన్, కరకగూడెం మండలంలోని రాయినిపేట బీట్‌లో 12 హెక్టార్లలో వేసిన ప్లాంటేషన్‌ను బుధవారం ఫారెస్టు చీఫ్ కన్జర్వేటర్ బీమా నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్లాంటేషన్ల పెంపకంపై సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అడవులను నరికినా, ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో కిష్టగౌడ్, ఎఫ్ ఆర్‌ఓ ఉపేంద్ర, డీఆర్‌వోలు వెంకటేశ్వర్లు, అరుణ సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు, బిల్లులు ఇవ్వాలని ధర్నా

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 18: పెండింగ్ వేతనాలు, కోడి గుడ్ల బిల్లులు ఇవ్వాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం దమ్మపేటలోని మండల వనరుల కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, కార్మికులు ఈశ్వరమ్మ, కుమారి, బూదెమ్మ, జ్యోతి, శ్రీదేవి, కృష్ణవేణి, జయ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో బీజేపీ పాత్ర శూన్యం

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 14: తెలంగాణ ఉద్యమంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. మండలంలోని జమేదారుబంజర గ్రామంలో బుధవారం తెలంగాణ విలీన దినోత్సవంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల ఆశయాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగిస్తామన్నారు. నాయకులు ధర్మా, సలీం, నరాటి ప్రసాద్, యార్లగడ్డ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

జూలూరుపాడు, సెప్టెంబర్ 18: స్థానిక జిల్లాపరిషత్ సెకండరీ స్కూల్‌లోని 6,7,8 తరగతి విద్యార్థులు పది మందికి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సమకూర్చిన సైకిళ్లను ఉపాధ్యాయులు బుధవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నిమ్మగడ్డ ఉమ, శాంతకుమారి, లలిత, రామనాథం, ప్రసాద్, సునీత, శకుంతల, ఉమామహేశ్వరి,ప్రతాఫ్‌రెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు.

'ఏచూరి'కి నివాళి

టేకులపల్లి, సెప్టెంబర్ 18: ఎస్ఎఫ్ఐ జాతీయ పూర్వ అధ్యక్షుడు సీతారాం ఏచూరికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం నివాళి అర్పించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సంస్మరణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో విద్యార్థి ఉద్యమాలకు ఏచూరి నేతృత్వం వహించారని అన్నారు. నాయకులు నాగకృష్ణ, ప్రేమ్‌కుమార్, ఉదయ్, అరుణ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **SMT. JAGANADHAM GOWRAMMA,** W/o. Gangaiah, **Aged :** 46 Years, **Occ :**Household, **R/o.** H.No. 20-2-51, Indira Nagar Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC building bearing H.No.20-2-1(Assessment No. 1108004985) with a plinth area of 400 Sq.feet in the house site of an extent of 222-22 Sq. Yards or 185-80 Sq Meters situated at Indira Nagar Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District, SRO Limits of Kothagudem bounded by:**EAST:** Municipal Road, **WEST:** House of Kumba Narsaiah, **NORTH:** Municipal Road, **SOUTH :** Municipal Road.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:18.09.2024

మోటర్ కార్మికుల ప్రదర్శన

అశ్వారావుపేట, సెప్టెంబర్ 18: ఆటో క్యాబ్ డ్రైవర్ల సంఘం సభ్యులు బుధవారం అశ్వారావుపేటలో ప్రదర్శన నిర్వహించారు. తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కంచెర్ల జమలయ్య మాట్లాడుతూ.. ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే సంఘం మహాసభలో సమస్యలపై చర్చించనున్నట్లు, భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. ఆటో ట్యాక్స్ రద్దు చేసి, 50 ఏళ్ళు నిండిన ప్రతి కార్మికుడికి పింఛన్, రూ.10 లక్షల భీమా, హెల్త్ కార్డు అందించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, నాయకులు సయ్యద్ సలీమ్, మల్లికార్జున్, రామకృష్ణ, రాము, పఠాన్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K.
9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **SMT. KANCHARLA SUJATHA** W/o. Ravi, **Aged :** 41Years, **Occ :**Cooli, **R/o.** H.No.2-2-31,Sainagar Colony,Old Palvoncha mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC building bearing H.No.2-2-31,with a plinth area of 936 Sq.feet in the house site of an extent of 346.5 sq.yards or 289.71 Sq.Meters situated at Old Palvoncha town and Mandal, Bhadradri Kothagudem District, SRO Limits of Kothagudem bounded by: **EAST:**House of Syed Mahaboob, **WEST:** House of Miriyala Rangaiah, **NORTH:** Municipal Road, **SOUTH :** House of Keerthi Ramulu.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:17.09.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ఆడాలి.. సాగాలి..!

ఆటతో..
ఆనందం ఉంటుంది, ఆరోగ్యం ఉంటుంది, చురుకుదనం ఉంటుంది, ఐకమత్యం ఉంటుంది, విజయాన్ని చేరుకునేందుకు ఎంతగా శ్రమించాలో అర్థమవుతుంది. గెలిచేందుకు ఎటువంటి వ్యూహ-ప్రతివ్యూహాలు అవసరమవుతాయో అవగతమవుతుంది.

ఆటలో..
గెలుపు-ఓటమి.. రెండూ ఉంటాయి. ఓడామని కుంగిపోతూ.. చతికిలబడి కూర్చోము. గెలిచామని పొంగిపోతూ. 'ఇక చాల'నుకుని అక్కడే ఆగిపోము. జీవితం కూడా అచ్చం ఆటలాంటిదే. గెలవాలంటే ఆడాల్సిందే..! 'ఆట' అనే 'జీవితం' సాగాల్సిందే..!!

సింగరేణి: బాడీబిల్డింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

అశ్వారావుపేట: పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ హేమంత్ కుమార్

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 18: క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలని సింగరేణి జీఎం (పర్సనల్ సెక్యూరిటీ) కె.శ్రీనివాసరావు అన్నారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల కంపెనీ స్థాయి బాడీబిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు కార్పొరేట్ ఏరియా సీఈఈఆర్ క్లబ్‌లో బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి చెందిన జట్లు మరింత పట్టుదలతో కృషి చేయడం ద్వారా రాబోయే టోర్నమెంట్లలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. డీజీఎం (పర్సనల్) రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం నుంచి ఎస్‌వీ రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం నుంచి పీతాంబరం, సీఎంవోఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, సీనియర్ పీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

అశ్వారావుపేట, సెప్టెంబర్ 18: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యమివ్వాలని వ్యవసాయ కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్ కోరారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరక దృఢత్వం పెరుగుతుందని, ఆలోచనాశక్తి వస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల స్థాయి మండల క్రీడాపోటీలను స్థానిక వ్యవసాయ కళాశాలలో బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. చదువుతో సమాజంలో గౌరవం ఏర్పడుతుందని, ఆటలతో జీవిత విలువలను నేర్చుకోవచ్చని అన్నారు. అందుకేర, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటలను నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో కీసర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆటలతో ఉల్లాసం

చండ్రుగొండ, సెప్టెంబర్ 18: క్రీడలతో శారీరకంగా-మానసికంగా ఉల్లాసంగా ఉంటామని మండల ప్రత్యేకాధికారి సంజీవరావు అన్నారు. స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో పాఠశాలల స్థాయి మండల క్రీడాపోటీలను బుధవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, ఎంపీడీవో అశోక్, ఎస్సై జి.స్వప్న, హెచ్ఎం లత, పాస్టర్ రమేష్, ఫిజికల్ డైరెక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 18: క్రీడాకారులు పోటీతత్వం అలవర్చుకోవాలని ఎంఈవో లక్ష్మి అన్నారు. మండలంలోని పార్కలగండి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో క్రీడాపోటీలను బుధవారం ఎంపీడీవో రవీంద్ర రెడ్డి ప్రారంభించారు. ఎంఈవో మాట్లాడుతూ.. ఆడేటప్పుడు నేర్చుకునే పోటీతత్వం, గెలిచి తీరాలన్న కసి.. జీవితంలో ఎదిగేందుకు తోడ్పడతాయని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై స్వప్న, స్పెషలాఫీసర్ సంజీవరావు

చండ్రుగొండ: పోటీలను ప్రారంభిస్తున్న ప్రత్యేకాధికారి సంజీవరావు

దమ్మపేట రూరల్: పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థినులు

సర్వత్రా.. 'స్వచ్ఛత'

కొత్తగూడెం అర్బన్: పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 18: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు కొత్తగూడెంలో సర్వత్రా సాగాయి. అన్ని వార్డుల్లో సాగుతున్న పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి బుధవారం పర్యవేక్షించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అశోక్ చౌహాన్, వీరభద్రాచారి, జవాన్లు నాగేశ్వరరావు, రవి, మెప్మా సిబ్బంది, వావ్ ప్రతినిధి రవి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 18: మండలంలోని ఆసుపాక పంచాయతీలో బుధవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సిబ్బంది ర్యాలీ, స్థానిక పాఠశాలలో మానవహారం నిర్వహించారు. మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి మోతీలాల్, అంగన్‌వాడీ టీచర్లు స్వాతి, సునీత, గ్రామ దీపిక సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 19: స్థానిక రింగ్ సెంటర్‌లో ఆరోగ్య, అంగన్‌వాడీ, పారిశుధ్య సిబ్బంది బుధవారం మానవహారం నిర్వహించారు. స్వచ్ఛతాహీ ప్రతిజ్ఞ చేశారు. అశ్వారావుపేట ఈవో శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడలు ప్రారంభం

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 18: మండల పరిధిలోని ఆర్లగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడలను ఎంఈవో సున్నం సమ్మయ్య బుధవారం ప్రారంభించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, రన్నింగ్ తదితర పోటీలు నిర్వహించారు. మండల స్థాయి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థుల ప్రతిభను గుర్తించి జోనల్ స్థాయికి ఎంపిక చేస్తామని ఎంఈవో తెలిపారు. బుధవారం బాలికల విభాగంలో ఈ పోటీలు ప్రారంభమయ్యాయని, గురువారం బాలురకు పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంఎన్‌వో రామారావు, హెచ్ఎం సోమశేఖర్, పర్ణశాల ఇన్‌చార్జ్ ఏజే ప్రభాకర్, అన్ని పాఠశాలల పీడీ, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయండి

టేకులపల్లి, సెప్టెంబర్ 18: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో ఈ నెల 30న 'చలో హైదరాబాద్' నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు చెప్పారు. టేకులపల్లిలో బుధవారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ప్రకారంగా పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్న డిమాండుతో జరిగే 'చలో' పిలుపును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు డి.ప్రసాద్, తొగర సామెల్, నాగేశ్వరరావు, అన్నాజీ, ఎర్రయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పాలు.. బిడ్డకు అమృతం

అశ్వారావుపేట: అన్నప్రాసన చేయిస్తున్న సూపర్‌వైజర్ విజయలక్ష్మి

అశ్వారావుపేట, సెప్టెంబర్ 18: చంటి పిల్లలకు తల్లి పాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. పోషణ్ మాసోత్సవంలో భాగంగా పట్టణంలోని వడ్డెర బజార్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు బాలామృతం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. చంటి పిల్లలకు తప్పనిసరిగా తల్లి పాలు పట్టించాలన్నారు. పంచాయతీ కార్యనిర్వహణాధికారి శ్రీరామ్మూర్తి, హెచ్‌వీ దుర్గ, హెల్త్ ఎడ్యుకేటర్ పి.బేబీ, ఏఎన్ఎంలు సుజాత, జి.సరస్వతి, పావని పాల్గొన్నారు.

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 18: ఐసీడీఎస్ మల్కారం సెక్టార్‌లోని తాళ్లమడలో బుధవారం పోషణ మాసోత్సవంలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు శ్రీమంతాలను సూపర్‌వైజర్ శ్రీదేవి చేయించారు. పౌష్టికాహారం విశిష్టతను వివరించారు. ఏఎన్ఎమ్ సరస్వతి, పోషణ మాసం కో-ఆర్డినేటర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని రాస్తారోకో

ములకలపల్లి : రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

అశ్వారావుపేట/ ములకలపల్లి, సెప్టెంబర్ 18: మండలంలోని ముర్రేడు బ్రిడ్జి వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ములకలపల్లి మండలం సుబ్బన్నపల్లి గ్రామస్తులు బుధవారం దమ్మపేట-పాల్వంచ మార్గంలో రాస్తారోకో చేశారు. ప్రమాదం జరిగి ఒక రోజు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క అధికారిగానీ, ప్రజాప్రతినిధిగానీ పట్టించుకోలేదని ఆగ్రహం-ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఒక విద్యార్థి చనిపోవడం, ఆటో డ్రైవర్‌తోపాటు మరో నలుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడడం పాఠకులకు తెలిసిందే. సుమారు గంటపాటు సాగిన ఈ రాస్తారోకోతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. తహసీల్దార్ పుల్లరావు, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ అక్కడకు చేరుకుని, ఆందోళనకారులతో మాట్లాడారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని, ప్రమాద కారకులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు.

బొజ్జ గణపయ్యకు వీడ్కోలు

బొజ్జ గణపయ్యకు భక్తులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. శోభాయాత్రగా గణపయ్యను గంగమ్మ వద్దకు తీసుకెళ్లి వదిలారు. - 'నమస్తే' నెట్‌వర్క్

దమ్మపేట: లడ్డూ ప్రసాదంతో మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

పాల్వంచ: అన్నదానం

టేకులపల్లి: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి

అన్నపురెడ్డిపల్లి: శోభయాత్ర

లడ్డూను కైవసం చేసుకున్న తాళ్ళపల్లి శేఖర్ కుటుంబ సభ్యులు

గణేష్ నిమజ్జన శోభాయాత్రలో..

రామయ్య సన్నిధిలో ఎంపీ బలరాంనాయక్

రాముడిని దర్శించుకుంటున్న ఎంపీ బలరాంనాయక్

భద్రాచలం, సెప్టెంబర్ 18: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు గర్భగుడిలో స్వామివారికి పూజలు నిర్వహించి ఎంపీకి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఆయన వెంట బోగాల శ్రీనివాసరెడ్డి, బట్టా విజయ్‌గాంధీ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, సెప్టెంబర్ 18: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

మెడికల్ షాపుల్లో తనిఖీలు

సారపాక, సెప్టెంబర్ 18: మండల వ్యాప్తంగా మెడికల్ షాపుల్లో జిల్లా ఔషధ తనిఖీ అధికారి సంపత్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. బూర్గంపహాడ్, సారపాక, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మోరంపల్లిబంజర్, లక్ష్మీపురంలో మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. లోపాలు గుర్తించిన మెడికల్ షాపులకు తాఖీదులు అందించి వివరణ కోరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి మెడికల్ షాపు నిర్వాహకులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు 23 వరకు గడువు

సారపాక, సెప్టెంబర్ 18: జాతీయ స్థాయిలో జరిగే నవోదయ ప్రవేశ పరీక్షకు ఈ నెల 23వరకు మాత్రమే గడువు ఉందని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్, నవోదయ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బీఎన్ఆర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా మీసేవలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9866283566, 8142652005ను సంప్రదించాలని బీఎన్ఆర్ కోరారు.

క్రాంతి విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

భద్రాచలం, సెప్టెంబర్ 18: భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించడంతో చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉంటారన్నారు. దేశం పౌరులకు అనేక చట్టాలను అందించిందని, వీటిపై ప్రతి పౌరుడికి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చైతన్య, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, న్యాయవాదులు నాగఅంబేద్కర్, పడిసిరి శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

పిచ్చయ్య కుటుంబానికి పరామర్శ

భద్రాచలం, సెప్టెంబర్ 18: యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి ఇర్పా అనసూయ భర్త చీమల పిచ్చయ్య సంస్మరణ సభ బుధవారం భద్రాచలంలో జరిగింది. ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ నాయకులు బంధు వెంకటేశ్వరరావు, రాజబాబు, డి.కృష్ణమూర్తి, బి.రాజు, సుధాకర్‌రెడ్డి, ఐలయ్య, ఆంధ్ర ప్రాంత యూటీఎఫ్ నాయకులు పూనం నాగేశ్వరరావు హాజరై పిచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

నేడు డ్రాఫ్ట్ ఫొటో ఎన్నికల ఓటరు జాబితాపై సమావేశం

సారపాక, సెప్టెంబర్ 18: బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి డ్రాఫ్ట్ ఫొటో ఓటర్ల జాబితాపై గురువారం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జమలారెడ్డి బుధవారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని, రాజకీయ పార్టీల నాయకులు సకాలంలో హాజరై తమ అభ్యంతరాలు తెలపాలని కోరారు.

30న పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ

టేకులపల్లి, సెప్టెంబర్ 18: పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతుందని జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వి చెప్పారు. ఈ సభ వాల్ పోస్టర్‌ను బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ సభకు విద్యార్థులంతా తరలిరావాలని కోరారు. నాయకులు బి.సాయి, ఈసం ప్రణీత్ రాజ్, హరీష్ సంతోష్, సంధ్య, శ్రావణి, నిరోష తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో ఎకో బ్రిక్స్

పాల్వంచ, సెప్టెంబర్ 18: ప్లాస్టిక్ వ్యర్థాలతో ఎకో బ్రిక్స్ తయారీపై మండలంలోని తోగ్గూడెం పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు బుధవారం శిక్షణ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ఇళ్లు కూల్చొద్దని ఫ్లెక్సీలు

రామవరం, సెప్టెంబర్ 18: తమకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలం ఇచ్చేంత వరకు ఇప్పుడు ఉంటున్న ఇళ్లను కూల్చవద్దని కోరుతూ స్థానిక ఎస్ఆర్‌టీ ఏరియాలోని వార